తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
19 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# ఛత్తీస్‌గఢ్‌లో సుధాకర్ దంపతుల మృతదేహాల గుర్తింపు



- కుటుంబసభ్యులకు అప్పగింత..
- నేడు స్వగ్రామానికి చేరుకోనున్న మృతదేహాలు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో/ చిట్యాల (జనంసాక్షి):** ఛత్తీస్ గఢ్ రాష్ట్రం లోని కాంకేర్ జిల్లాకేంద్రంలో భద్రపరిచిన సుధాకర్ దంపతుల మృతదేహాలను గురువారం గుర్తించారు. ఈ మేరకు మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాలోని చొట్టెబెటియా పోలీస్ స్టేషన్ పరిధిలో గల బినాగుండ-కోరగుట్ట అడవుల్లో మంగళవారం జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో మొత్తం 29 మంది నక్సల్స్ మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా మృతుల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగకు చెందిన సిరిపెల్లి సుధాకర్(40) ఉన్నాడనే విషయం స్థానిక పోలీసులు ధృవీకరించక పోవడంతో మృతుల్లో తమ కుమారుడు లేడని కుటుంబసభ్యులు భావించారు. ఈ పరిస్థితుల్లో సోషల్ మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా కుటుంబసభ్యులు స్థానిక పోలీసులను సంప్రదించారు. తాము ఛత్తీస్ గఢ్ వెళ్తామని చెప్పడంతో ఐదుగురు కుటుంబసభ్యులు వెళ్లేందుకు పోలీసులు పర్మిషన్ ఇచ్చారు. ఈ క్రమంలో ఓ అంబులెన్స్ ను అద్దెకు తీసుకుని బయల్దేరి గురువారం మధ్యాహ్నం వరకు ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాకేంద్రానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న మృతదేహాల్లో ముక్కుకు ఉన్న రంధ్రం



ఆధారంగా సుధాకర్ మృతదేహాన్ని గుర్తుపట్టిన తల్లి రాజపోషమ్మ, కుటుంబసభ్యులు బోరున విలపించారు. అయితే సుధాకర్ మృతదేహంతో పాటు ఆయన భార్య సుమన అలియాస్ రజిత మృతదేహాన్ని కూడా అప్పగించాలని అక్కడి పోలీసులను వేడుకోగా స్పందించి భార్యభర్తల మృతదేహాలకు పంచనామా నిర్వహించి అప్పగించారు. ఈ మేరకు ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నుండి మృతదేహాలతో కుటుంబసభ్యులు గురువారం రాత్రి స్వగ్రామానికి బయల్దేరారు.

**బాధిత కుటుంబసభ్యులను కలిసిన శాంతకుమారి..**

ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ లో సుధాకర్ మృతి చెందాడని తెలిసి బంధుమిత్రుల కమిటి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శాంతకుమారి, మండల అధ్యక్షురాలు లక్ష్మిలు మిగతా 2లో..

## మావోయిస్టులకు సహకరించొద్దు

- గుత్తికోయ గుంపును సందర్శించిన జిల్లా ఎస్పీ



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 18(జనంసాక్షి) :** కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గుత్తికోయ గుంపును జిల్లా ఎస్పీ సందర్శించారు. గుత్తికోయ ప్రజలతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ములుగు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరి అందిపుచ్చుకోవాలని అందుకోసం ములుగు జిల్లా పోలీస్ మిగతా 2లో..

## ముల్కనూర్ సొసైటీకి పోటెత్తుతున్న వరి ధాన్యం




2

## యదార్థ సంఘటనల ఆధారంగా 'శర పంజరం'




**తొర్రూరు టౌన్, ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** గ్రామీణ జీవన నేపథ్యంలోని యదార్థ సంఘటనల ఆధారంగా 'శరపంజరం' చిత్రం రూపొందిందని, ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని చిత్ర కథా నాయకుడు, దర్శకులు గట్టు నవీన్ కుమార్ కోరారు. గట్టు నవీన్ కుమార్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శరపంజరం. లయ కథానాయిక. జబర్దస్త్ వెంకీ, జీవన్, రాజమౌళి , ఆనంద్ భారతి, వరంగల్ బాష , మేరుగు మల్లేశం, అలువాల సోమయ్య ప్రధాన పాత్రలు పోషించారు. టి. గణపతి రెడ్డి నిర్మాత. మల్లిక్ ఎం వీ కే స్వరాలు సమకూర్చారు. ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్ లో భాగంగా గురువారం డివిజన్ కేంద్రంలో చిత్ర బృందం సమావేశం ఏర్పాటు చేశారు. మిగతా 2లో..



2

## మండుటెండల్లో మాయఊట

- భూమి నుండి ఉబికి వస్తున్న నీరు
- గారేపల్లి సెంటర్లో వింత సంఘటన

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

- 1950 టోల్ ఫ్రీ నెంబర్ తో ఫిర్యాదులకు అవకాశం
- గ్రామ స్థాయిలో సి - విజిల్ యాప్ పై అవగాహన కలిగివుండాలి..
- ఎలాంటి ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు..
- ఫ్రీ అండ్ ఫేర్ ఓటింగే లక్ష్యం..
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడిందనీ ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందని, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4 న ఓట్లు లెక్కింపు పక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తనా ఉల్లంఘన జరిగితే నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మిగతా 2లో..

# మాతృమూర్తి కళ్లెపు సత్యవతి జ్ఞాపకార్థంతో చలివేంద్రం ప్రారంభం

- బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్
- ప్రజాసేవకుడు కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్

డోర్నకల్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్ల ప్రధాన రహదారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన చలివేంద్రంతోపాటు గొల్లచర్ల గ్రామంలోని చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా బుధవారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు తన తండ్రి కళ్లెపు నారాయణ ఆదేశాలతో మాతృమూర్తి కళ్లెపు సత్యవతి జ్ఞాపకాలతో బిఆర్ఎస్ పార్టీ డోర్నకల్ మండల ఉపాధ్యక్షుడు కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల ప్రజలకు శుభాకాంక్షలు



తెలుపుతూ,వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేవిధంగా చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. చలివేంద్రంలో ఎప్పటికప్పుడు వాటర్ ఉండే విధంగా గోపి ఎంకన్న చూసుకోవడం జరుగుతుందని, గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తానని కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు కళ్లెపు నారాయణ, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, మాజీ సర్పంచ్ సమ్మి రెడ్డి, పలువురు నాయకులు, యూత్ నాయకులు చిలుముల రఘు, కళ్లెపు వెంకన్న, చిన్న బిక్షం రెడ్డి, లింగయ్య చేపూరి, పెరమైయ,శ్రీనూ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగిడిపల వెంకన్న, మాజీ సర్పంచ్ గంధసిరి ఉపేందర్, మేకపోతుల రామస్వామి,కళ్లెపు అశోక్, పెట్టిక వెంకట్రాములు, గ్రామ యూత్ అధ్యక్షుడు సంతోష్ బీమానబోయిన, వివిధ పార్టీల మండల,గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బానోత్ రామ,వెంకన్న, రామచరీ పనుగంటి, ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ, మధు, అంజయ్య, రాజు, హరీష్, లోకేష్, శ్రవణ్,కేరళనగేష్, రామ, చందు,రమేష్, మహేష్,మేకపోతుల వెంకన్న, గోపి వెంకన్న, రమేష్, వీరన్న, పుల్లయ్య, యాకాంతరావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి

ఏర్పాటు చేసిన1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు జారీ చేస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలోపు నిర్వహించ వద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణకు నియమించిన టీములు నిరంతర పర్యవేక్షణ చేస్తాయని తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే తగిన ఆధారాలు చూపాలని, ఆధారాలు చూపకుంటే నగదు సీజ్ చేస్తామని, తదుపరి ఆధారాలు చూపిన పిదప విడుదల చేస్తామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు పరిశీలన చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఆన్లైన్ ద్వారా కానీ, దరఖాస్తు రూపంలో కానీ చేసుకోవాలని, నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 317 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ ద్వారా అనుమతి పొంది ఒకే చోట ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో 14 పోలింగ్ కేంద్రాలను మరోచోటికి తరలించడం జరిగింది అని 3 పోలింగ్ స్టేషన్లకు పేర్లు మార్చడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న 2 వేల మందికి ఎన్నికల గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని, గత పార్లమెంట్ ఎన్నికల్లో 65 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని ఈ సారి ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని, ఓటింగ్ తక్కువ జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్వీప్ కార్యక్రమాలు, డిపిఆర్వో టీము ద్వారా కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఓటింగ్ జరగడమే మన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### యదార్థ సంఘటనల

# ఆధారంగా 'శర పంజరం'

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నవీన్ మాట్లాడుతూ తెలంగాణలోని గంగిరెద్దుల వారి జీవనం, జోగిని వ్యవస్థల ఆధార భూతంగా చిత్రం రూపొందిందని, యదార్థ సంఘటనలను ఆధారంగా చేసుకున్న చిత్రమని పేర్కొన్నారు.వాటిని తెరపైనే చూడాలని, నటీనటులు సాంకేతిక నిపుణులు మంచి పనితీరు కనబరిచారన్నారు. 90 శాతం సినిమాను తొర్రూరు పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరించామని, స్థానికుల నుంచి గొప్ప సహకారం అందిందని తెలిపారు. ఇది పూర్తిగా జీరో బడ్జెట్ చిత్రమని, ఈ సినిమాలో పేరు మోసిన నటులు ఎలాంటి పారితోషికం ఆశించకుండా పనిచేశారని, వారి సహకారం మరువలేనిదన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ కు మంచి స్పందన వస్తుందని, జీరో బడ్జెట్ లో ఇంత నాణ్యమైన సినిమా ఎలా తీశారని అనేకమంది అడుగుతున్నారని తెలిపారు. డబ్బు ఖర్చు పెడితేనే రిచ్ నెస్ రాదని, అది మన ఆలోచనల్లో ఉండాలన్నారు. జీరో బడ్జెట్ తో, స్థానిక నటీనటులతో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అందరూ థియేటర్లకు వెళ్లి చూసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు.నిర్మాత గణపతి రెడ్డి మాట్లాడుతూ దృఢ సంకల్పంతో నవీన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించాడని, మంచి కథాంశాన్ని ఎంచుకొని సినిమాను తెరకెక్కించాడని తెలిపారు. నవీన్ కు తెలిసింది సినిమా ఒక్కటేనని, ఎంతో తపన ఉంటే తప్ప 'శరపంజరం' తరహా సినిమాలు వస్తాయన్నారు. నవీన్ వైవిధ్యమైన లఘు చిత్రాలను రూపొందించాడని, శరపంజరం వంటి వైవిధ్యమైన కథతో నా ముందుకు వస్తే సహకారం అందించానన్నారు. ప్రతి ఒక్కరూ ఆస్వాదించేలా మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నామని, ఈ చిత్రం విజయం సాధిస్తుందనే విశ్వాసం ఉందన్నారు. జీరో బడ్జెట్, తక్కువ బడ్జెట్ తో రూపొందే సినిమాలను ఆదరించాలని, జీరో బడ్జెట్ లో శరపంజరం సినిమా నిర్మించి రిచ్ గా చూపించారన్నారు. ఇలాంటి చిత్రాలు విజయవంతం అయితే పాత కొత్త సినీ ఇండస్ట్రీ బాగుంటుందని, సినిమాను నమ్ముకున్న వారికి ఉపాధి దొరుకుతుందన్నారు.ఈ చిత్రం అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

జబర్దస్త్ వెంకీ మాట్లాడుతూ ప్రపంచంలోనే తొలి జీరో బడ్జెట్ చిత్రం శరపంజరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హీరోయిన్ లయ, నటులు మేరుగు మల్లేశం గౌడ్, అలువాల సోమయ్య, కెమెరామెన్ మస్తాన్ సిరిపాటి, మ్యాజిక్ కళ్యాణ్ , సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సొసైటీకి పోటెత్తుతున్న వరి ధాన్యం

భీమదేవరపల్లి, ఏప్రిల్ 18(జనంసాక్షి) : భీమదేవరపల్లి మండలంలో ముల్కనూర్ సొసైటీకి పోటెత్తుతున్న వరి ధాన్యం ముల్కనూర్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కొప్పూరులో ఏర్పాటు చేసిన గోదాములోకి అన్నదాతలు పండించిన పంట తరలించడానికి పోటీ పడుతున్నారు ప్రతి గోదాం వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.

# మావోయిస్టులకు సహకరించొద్దు

ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుందని తెలియచేసారు. గుత్తి కోయ గ్రామ పెద్దలతో యువకులతో ఎస్పీ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు, సంఘ విద్రోహులకు ఎవరు ఆశ్రయం కల్పించవద్దని స్వార్థప్రయోజనాల కోసం ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అమాయక ప్రజలను రెచ్చకొడుతూ ప్రాణాలను బలిగొంటున్నారని వారిని విశ్వాసించారాదని మారుతున్న సమాజాన్ని బట్టి మారాలని ఎస్పీ తెలియచేసారు. అనంతరం ఎస్పీ, ఏఎస్పీ గుత్తి కోయ పిల్లలకు బిస్కెట్స్ అందచేశారు. గుత్తికోయ గుడాలలో గల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని ఎల్లవేళలా పోలీసులకు సహకరించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఏటూరునాగారం, డిఎస్పీ ములుగు, రవిందర్ సిఐ ఏటూరునాగారం రాజు, కన్నాయిగూడెం ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో సుధాకర్ దంపతుల మృతదేహాల గుర్తింపు

బుధవారం రాత్రి చల్లగరిగలో బాధిత కుటుంబసభ్యులను కలిసి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అప్పటికే పోలీసులు పర్మిషన్ తీసుకుని ఛత్తీస్ గఢ్ కు వెళ్లేందుకు అంబులెన్స్ వాహనం అద్దెకు తీసుకున్న కుటుంబసభ్యులు బయల్దేరేందుకు సిద్ధమవగా తాము వస్తామని బంధుమిత్రుల కమిటీ సభ్యులు చెప్పారు. అయితే కుటుంబసభ్యులు పోలీసులు ఐదుగురికే పర్మిషన్ ఇచ్చారని, తాము మాత్రమే వెళ్తామని బయల్దేరి వెళ్లారు.

**చల్లగరిగలో నేడు సుధాకర్ దంపతుల ఆంత్యక్రియలు..**

చిట్యాల మండలం చల్లగరిగలో శుక్రవారం(నేడు) సిరిపెల్లి సుధాకర్(40), అలియాస్ మురళి అలియాస్ శంకర్, అతని భార్య సుమన అలియాస్ రజిత దంపతుల అంత్యక్రియలు జరుగనున్నాయి. స్కూల్ స్థాయి జీవితం పూర్తికాకుండానే 15 ఏళ్ల వయసులోనే అడవి బాట పట్టి ఇంటివైపు కన్నెత్తి కూడా చూడని సుధాకర్ 25 ఏళ్లపాటు అజ్ఞాత జీవితం గడిపి, అంచెలంచెలుగా ఎదిగి చివరికి ఛత్తీస్ గఢ్ అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందడం స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అయితే సుధాకర్ దంపతుల అంత్యక్రియలు స్వగ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మండుటెండల్లో మాయఊట

- భూమి నుండి ఉబికి వస్తున్న నీరు
- గారేపల్లి సెంటర్లో వింత సంఘటన

కాటారం ఏప్రిల్ 18 (జనం సాక్షి) మండుటెండల్లో మాయా ఊటభూమి నుండి ఊబికి వస్తున్న నీరు గారేపల్లి సెంటర్లో వింత సంఘటన ఏ దేవుని మహత్యమో కానీ గారేపల్లి సెంటర్ రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలోని బాలాజీ స్వీట్ హౌస్ ముందర కొన్ని సంవత్సరాల కాలం నుండి భూమి నుండి నీరు ఉబికి పైకి వస్తుంది.

# ప్రజల కోసమే అగ్నిమాపక శాఖ

- స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎండి అబ్దుల్ రహీం



ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 18(జనంసాక్షి) : అగ్నిమాపక సిబ్బంది ప్రజల కోసమే పనిచేస్తుందని మా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫైర్ ఆఫీసర్ ఎండి అబ్దుల్ రహీం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈరోజు ములుగు పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీస్ (ఎచ్‌పి గ్యాస్)లో వంటగ్యాస్ ద్వారా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు, అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపాక విన్యాసాలను ప్రదర్శించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ములుగు అగ్నిమాపక కేంద్రం 8712699210, 8712699211 లేదా 101కి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పి మహేశ్వర్ ఎల్ ఎఫ్, టి రమేష్ డిపిఓ, జె సురేందర్, బి దన్ సింగ్ ఎచ్ జి, చంద్రప్రకాష్ రెడ్డి మేనేజర్ మరియు గ్యాస్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయపర్తి మండలం కొండాపురంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**తొర్రూర్ టౌన్, ఏప్రిల్ 18 (జనంసాక్షి) :** పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. రాయపర్తి మండలం, కొండాపురం గ్రామానికి చెందిన సుమారు 100 మందికి పైగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి ఝాన్సీ రెడ్డి గారి సమక్షంలో, పీఏసీఎస్ ఛైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకిరాల హరి ప్రసాద్ గారు, రాయపర్తి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీ కృష్ణ గారు, కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, కాంగ్రెస్ నాయకులు మదారపు అశోక్, రాదారపు రాజు గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్, గాదె రమేష్, బూత్ కన్వీనర్ ఖాదర్ పాషా, కొండ యాకయ్య సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్ పాల్గొన్నారు. వికలాంగుల ఫోరం జిల్లా అధ్యక్షులు పిన్నింటి రవీందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ బలగం యాకయ్య, మాజీ ఉప సర్పంచ్ కన్నెబోయిన సింహాద్రి (యాదవ సంఘం అధ్యక్షుడు), బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూనె సుమన్, మాజీ వార్డు మెంబర్లు కొండా సరిత, మేడి పద్మ – యకయ్య, కన్నెబోయిన కుమార స్వామి, బలగం సోమయ్య





కన్నెబోయినా చంద్రకళ, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మేడి ప్రశాంత్, గౌడ సంఘం పెద్ద గౌడ్ బత్తిని ఎల్ల గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కక్కెర్ల పుల్లయ్య, మేడి యాకయ్య, మేడి కుమార స్వామి, జక్కుల కుమార స్వామి, దొమ్మటి సంపత్, దొమ్మటి రామ్మూర్తి, దోనగానీ వెంకన్న, పున్నం వెంకన్న, బండారి రాములు, బండారి లక్ష్మయ్య, కోతుల గట్టయ్య, కోల రమేష్, కొండ లక్ష్మయ్య, తేరాల చిన్న యాకయ్య మాదారపు శ్రీను, గూడ సంపత్, ఆవిరెండ్ల పెద్ద లింగం, అవిరెండ్ల చిన్న లింగం, పున్నం యాకయ్య, కేతం సోమయ్య, కక్కెర్ల రమేష్, బీఆర్ఎస్ యూత్ కేతం సునీల్, కోల రవీందర్, కోల అరవింద్, అవిరెండ్ల అశోక్, కొండ రవి, పాక మహేందర్, తరాల రాజు, తెరాల రాజు, బండారి సలీం, కొండ రమేష్, కన్నెబోయిన రాజు, కోల వెంకటేష్, బలగం రవి, బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చేరికల అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కొండాపురం గ్రామ ప్రజలంతా పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేసిన సభ్యులను అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఖబర్దార్



**బెజ్జూర్(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఖబర్దార్ అని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్ అన్నారు. మండల కేంద్రంలో ఇంటి వద్ద నిర్వహించిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెష్ పార్టినాయకులపై ఆరోపనలు చేయడం సరికాదని అన్నారు. మంత్రి అయిన సీతక్కపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆమె పేరు చెప్పి పార్టీ నాయకులు వసూళ్లకు పాల్పడుతున్నారని అని చెప్పడం ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. యూత్ మండల అధ్యక్షులు అబ్దుల్ హకీం మాట్లాడుతూ గతంలో వారు చేసిన విధంగానే ప్రస్తుతం జరుగుతుందని అనుకోవడం వారికే చెల్లుతుందని అసత్యపు ఆరోపణలు చేస్తూ పార్టీ ప్రతిష్టను ఇబ్బందికరంగా తీసుకొచ్చి స్థానిక కార్యకర్తలు నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నారని చెప్పడం సిగ్గుచేటన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. తెలంగాణ జావిద్ మాట్లాడుతూ తన పూర్వీకులు చేసిన తప్పుల్లో భాగస్వాములై రెబ్బెన గ్రామంలో నివాసమై ఉన్న పాల్వాయి రాములుకు న్యాయం చేయని హరీష్ బాబు కాంగ్రెస్ పార్టీ మంత్రులు నాయకులు కార్యకర్తలు అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గతంలో తన మాతృమూర్తి పాల్వాయి రాజ్యలక్ష్మి సిర్పూర్ శాసనసభ్యులుగా ఉన్న సందర్భంలో కొందరు నాయకులు బెజ్జూర్ ఎంపీపీగా ఉన్న సమయంలో మండలంలో అనేక అవకతవకలు జరిగాయని, పనికి ఆహార పథకం బియ్యం గత ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేయవలసిందిగా అందిస్తే వాటిని మహారాష్ట్రకు సప్లై చేసి పేద ప్రజల కడుపు కొట్టారని గుర్తు చేశారు. నిరాధార ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ హకీం మండల కో ఆప్షన్ సభ్యులు బషారత్ ఖాన్ ఎంపీటీసీ గురజాల వెంకన్న నాయకులు సీడం సకారం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు ఈవీఎంపై అవగాహన కలిగి ఉండాలి

**నేరడిగొండ ఏప్రిల్18 (జనంసాక్షి) :** జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రోజున ఎన్నికల ఓటింగ్ యంత్రాంగం సీప్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఓటర్ల నమూనా ఓటింగ్ యంత్రాంగంపై కంట్రోల్ యూనిట్ బ్యాలెట్ యూనిట్ వివి ఫ్యాట్ లు పనిచేసే విధానం ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిటి సీనియర్ అసిస్టెంట్లు మిరాబాయి,ఆర్ఐ నాగోరావు రవీందర్ కార్యాలయ సిబ్బంది స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ చంపత్ రావు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన రావుల వెంకటరంగా రెడ్డి

**పెద్దవంగర ఏప్రిల్ 18(జనం సాక్షి) :** యువతరం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని రావుల వెంకటరంగారెడ్డిఅన్నారు.గురువారం మండలంలో చిట్యాల గ్రామం లో క్రీడాకారులను వారి ప్రతిభను నైపుణ్యం నీ ప్రోత్సహింస్తూ వారి క్రీడా స్ఫూర్తి నీ వెలికితియ్యడానికి క్రీడాకారులకు తన వంతు సహాయంగా రావుల వెంకటరంగారెడ్డి వారి తండ్రి రావుల సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ పేరు మీద క్రికెట్ జట్టు క్రీడాకారులకు జెర్సీలని అందచేసారు. తరువాత వారు మాట్లాడుతూ. యువకులకు విద్యతో పాటు క్రీడారంగంలోని ముందుకు వెళ్లాలని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.తరువాత యువకులు మాట్లాడుతూ. గ్రామం లో సంబంధించిన అన్ని సేవ కార్యక్రమాల్లో గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామ యువకులు తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్,




గ్రామ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగలగాని సోమల్లు, చిట్యాల గ్రామ యూత్ అధ్యక్షులు మొగలగాని రజనీకాంత్, చిట్యాల ప్రచార కమిటీ చైర్మన్ కందుల యాకయ్య, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్ చరణ్ తేజ్, యూత్ నాయకులు అనపురం ఉపేందర్, సుధీర్, మొగలగాని శ్రీకాంత్, ఎండి రియాజ్, అనపురం రాకేష్, మొగలగాని సుమంత్, పాల్గొన్నారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**మహదేవపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** మహదేవపూర్ మండలం రాపల్లి కోట గ్రామానికి చెందిన కాట్రేవుల రాజక్క ఇటీవల్ల మృతిచెందగా గురువారం రోజున దశదినకర్మ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొని మృతిరాలు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

# నాటు సారాయి పట్టివేత

- **ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు**



**ఏటూరునాగారం, ఏప్రిల్ 18(జనంసాక్షి) :** ఎన్నికల కోడ్ ని అతిక్రమిస్తూ ఎన్నికల నిబంధనలు అమలులో భాగంగా నాటు సారాయి మరియు మద్యం రవాణా ను అరికట్టే క్రమంలో భాగంగా గురువారం ఉదయం వాజేడు మండలం కిష్టాపురం గ్రామ సమీపాన జాతీయ దారి 163 పై వాహనాలు తనిఖీ చేస్తుండగా 10 లీటర్ల నాటు సారాయి ని ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను తీసుకొని అట్టి నాటు సారాయిని ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వారి మీద కేసు నమోదు చేయడం జరిగింది ఇట్టి నాటు సారాయిని చత్తీస్గడ్ రాష్ట్రం తాళ్ల గూడెం నుండి తీసుకువస్తుండగా పట్టుకోవడం జరిగింది. అలాగే వాజేడు మండలం వాజేడు, కొంగాల, పేరూర్ గ్రామాలకు చెందిన గతంలో గుడుంబా కేసులు నమోదు అయిన ఆరుగురు వ్యక్తులను వాజేడు తాసీల్దార్ ముందు హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ కానిస్టేబులు తిరుపతి, నాగరాజు, ప్రణవ్ ఉన్నారు.

# చలో మానుకోట- జన జాతర సభను విజయవంతం చేయండి.

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ భూక్యా శ్రీనివాస్ నాయక్**



**డోర్నకల్, ఏప్రిల్ 18 (జనం సాక్షి) :** చలో మానుకోట జన జాతర సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, గొల్లచర్ల ఎంపిటిసి భూక్య శ్రీనివాస్ నాయక్. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజవర్గ కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రాష్ట్రంలో మొట్టమొదటి నామినేషన్ వేయనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు మానుకోటలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే జనం కోసం జన జాతర భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన గంటె ఉపేందర్ యాదవ్



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 18 , ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలం లోని మల్కాపూర్ గ్రామంలో జోడుముంతల యాదమ్మ, వెం కటాద్రి పేట గ్రామం లో నాగారపు శుభాష్ మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్య క్షుడు గంటె ఉపేందర్ యాదవ్ గురువారం రోజు న సుభాష్, యాదమ్మ మృతదేహాల పై పూలమాలవేసి సంతాపం తెలియజేశారు .అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ తో పాటు జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కందుకూరి రజినీ కార్, బూతు అధ్యక్షుడు దోరం శ్రీనివాస్ యాదవ్,నామాల రాహుల్, బూత్ అధ్యక్షులు ఆవుల సుధాకర్ యాదవ్, బ్రాహ్మ చారి, రవీందర్,ప్రశాంత్ వంశీ,రాకేష్,మేకల మహేష్, కు మార్,రాజు, సారయ్య,సంజీవ్,బిజెపినాయకులుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



**నల్లబెల్లి ఏప్రిల్ 18 (జనం సాక్షి):** ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని నారక్కపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రావు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని నారక్కపేట గ్రామంలో ఉన్నత పాఠశాలలో పాకాల, ఓరుగల్లు మహిళా సంఘాల ప్రతినిధుల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్రైవేటు,గురుకుల పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనూ అన్ని సౌకర్యాలతో పాటు ఉన్నత విద్య లభిస్తుందన్నారు. పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన మహిళలకు వృత్తి విద్యను నేర్పించేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. అనంతరం బడిబాట కరపత్రాన్ని, ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్, వాల్యా, రామ్ మనోహర్, ఆశా సుల్తానా, జ్యోతి, రాజు, హేమలత పంచాయతీ కార్యదర్శి రహీం పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యంపైప్రత్యేక చొరవ చూపాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్18,జనంసాక్షి,,,** గ్రామాల్లోని ప్రధాన కూడళు ,, రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికా రులను ఆదేశించారు. గురువారం సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో అయన పర్యటించారు. చించోలి (బి) గ్రామంలో గల పల్లె ప్రకృతివనం, నర్సరీని అయన సందర్శించారు, ఈ సం దర్భంగా అయన మాట్లాడుతూ, గ్రామాల్లోని రోడ్లు, ప్రధాన కూడ ళ్లలో చెత్తను వేయరాదని, తడిచెత్త, పొడి చెత్తల ను వేరు వేరుగా సేకరించాలని తెలిపారు. చెత్తను రోడ్లమీద వేసే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శి ంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ధాన్యం కొను గోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు . వరి కొనుగోలు కేంద్రాల వద్ద తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ కాలీనర్స్, టార్పాలిన్ లు, ధాన్యపు సంచులు అందు బాటులో ఉంచాలని అన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రైతులకు ఇబ్బంది కలగకుండా టెంటు, తాగు నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ప్రతీ ధాన్యపు సంచిలో 40 కిలోల 580 గ్రాముల ధాన్యం నింపాలని అన్నారు. ప్రతీ రైతు విధిగా తమ తమ ఆధార్, బ్యాంకు బుక్, పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, ఫోన్ నెంబర్ ను అందజేయాలని సూచించారు. ఆ తర్వాత ధని గ్రామంలోని పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా కేటాయిచిన నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి గోవింద్, డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, సారంగాపూర్ తహసీల్దార్ శ్రీదేవి.అధికారుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప పండుగకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



**బచ్చన్నపేట ఏ ప్రిల్ 18 ( జన ం సాక్షి)** బచ్చ న్నపేట మ ం డలం కేశి రెడ్డిపల్లి గ్రా మంలో ఈనెల 27 తారీఖున జరుగు బీరప్ప పండుగకు రావలసిం దిగా జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ని కోరడం జరిగిందని కేశిరెడ్డిపల్లి గ్రామ కురుమ సంగం యూత్ అధ్యక్షులు జక్కుల గిరి తెలిపారు. అమ్మవారి ఫలహారం బండి కొరకు ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డిని కోరగా బీరప్ప పండుగకు నేను వస్తానని హామీ ఇచ్చా డన్నారు. ఈనెల 27వ తారీకు పండుగ ప్రారంభోత్సవం ఉంటుందని ఈ పండుగ వారం రోజులపాటు జరుగుతుందని తెలంగాణ టైలర్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గాలి తిరుపతి అన్నారు 35 సంవత్సరాల తర్వాత మళ్లీ చేస్తురు తప్పకుండా మీరు రావాలని ఎమ్మెల్యేని కోరగా నేను వస్తానని మాట ఇచ్చారని తెలిపారు

## తాడిచెర్ల శక్తి కేంద్రం ఇంచార్జిగా రమేష్



**మల్హర్,ఏప్రిల్ 18(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జిగా మల్లెవేణి రమేష్ ముదిరాజ్ ను నియమిస్తూ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తాడిచెర్ల శక్తి కేంద్రం ఇంచార్జిగా పదవి బాధ్యతలు కట్టుబెట్టడం పట్ల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు కు, మండల పార్టీ అధ్యక్షునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ పాషా



**ఖానాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)** బతుకు తెరువు కోసం బెహరాన్ దేశం వెళ్లి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ పాషా విజ్ఞప్తి చేశారు. గురువారం మృతదేహం మృతుని కుటుం బానికి చేరిన సందర్భ ంగా ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ సహకారంతో బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు. బెహరాన్ దేశం నుండి మృతదేహం స్వస్థలానికి చేరుకోవడానికి అక్కడి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సభ్యులు రాజేశ్వర్, పెద్ద భూమన్న, డాక్టర్ భీమన్నలు తీవ్ర కృషి చేశారన్నారు. కాగా మృతునికి భార్య, ఒక కుమారుడు, తల్లి ఉన్నారని ఆయన వివరించారు. అనంతరం ఎన్నారై జెండాను శవ పేటిక పై వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం పరామర్శించి ఓదార్చారు.

## సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ ని గెలిపియండి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్వి రమణ



**బచ్చన్నపేట ఏప్రిల్ 18 ( జనం సాక్షి)** బోనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసు న్న సిపిఎం పార్టీ అభ్య ర్థి ఎండి జాం గిర్ను గెలిపిం చాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ అన్నారు. గురువారం మండ లంలోని నక్కవా ని గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ గుడిసె వాసుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటాలు చేసేది ఒక్క సిపిఎం పార్టీ అని అది గమనించి ప్రజలు జాంగిర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ శాఖ కార్యదర్శి బోడపట్ల బాలరాజు మండల కమిటీ సభ్యులు రామగుండం అశోక్ నాయకులు గంగారబోయిన సమ్మయ్య పర్వతం నరసింహులు బొట్టు కిష్టయ్య గోలకొండ ఈదమ్మ బొట్టు భాగ్య లక్ష్మి తుర్కపల్లి నర్సమ్మ ఇస్తే రా రాజేశ్వరి రాజు తదితరులు పాల్గొన్నారు

## మండలానికి 110 కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు

**నెక్కొండ ,ఏప్రిల్ 18 (జనం సాక్షి ):** కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్( పథకం )ద్వారా దరఖాస్తు చేసుకున్న 110 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మంజూరు అయినట్టు తాసిల్దార్ వేముల రాజకుమార్ తెలిపారు .ఎన్నికల కోడ్ నిబంధనల దృశ్య ప్రజాప్రతినిధుల ద్వారా చెక్కులు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం నిబంధన మేరకు లబ్ధిదారులు నేరుగా తాసిల్దార్ కార్యాలయం కొచ్చి కార్యాలయంలో మా సిబ్బందిచే చెక్కులు తీసుకుని వెళ్లాలని ఆయన తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎస్సై జి శ్రావణ్ కుమార్



**చిట్యాల ఏప్రిల్ 18( జనంసాక్షి)** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై జి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని గ్రామాలలో గ్రామ సెంటర్ బస్టాండ్లో గంజాయి కల్తీకల్లు నిర్మూలన వాల్పోస్టర్లు వేయించారు. అనం తరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి విక్రయించినా, కల్తీ కల్లును విక్రయించిన డయల్ 100 ,ఎస్సై చిట్యాల 87126 58124 ,తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్ బ్యూరో 8712 67 1111 టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. పట్టణాల నుండి పల్లెలకు చాప కింద నీరులా గంజాయి వాడకం పాకిందని, యువత తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ ఉండాలని, గంజాయి తాగే వారిలో మత్తు అనేది నరాల వ్యవస్థపై పనిచేస్తుంది .ఎప్పుడు లేని విధంగా విపరీతమైన ఆకలి విపరీతమైన నవ్వు వస్తుంటాయని ఇటువంటి మార్పులు ఏమైనా చోటు చేసుకుంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలి .అలాగే ప్రస్తుతం గంజాయి చాక్లెట్, మిల్క్ షేకుల రూపంలో అమ్ముతున్నారని, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్న, ఎవరైనా సేవిస్తున్న సమాచారం వెంటనే తెలియపరచాలని, యువతను రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సిద్ధార్థ, లాల్ సింగ్, నవీన్ ,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభను విజయవంతం చేయాలి

### నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి

### మండల అధ్యక్షుడు హరిబాబు

**ఖానాపురం ఏప్రిల్18జనం సాక్షి** నేడు మహబూబాద్ పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం సన్నాహక సమావేశం విజయ వంతం చేయాలని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు హరిబాబు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూమహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోరుతూ పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు లక్షలాదిగా తరలివచ్చిజాతర సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలోఎంపీటీసీలు లింగమ్మ మురళి, విజేకర్ రావు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ముస్తఫా, విద్యాసాగర్ రావు, వేణు, మండల యువజన అధ్యక్షుడురాజు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయాల ముందు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 18 , (జనం సాక్షి) :**భారత ఎన్నికల కమిషన్ వారు పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల చేసినందున ఆర్డీవో కార్యాలయం ముందు , తాహసిల్దార్ కార్యాలయం ముందు రెవిన్యూ డివిజనల్ అధికారి డి ఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు యుక్తముగా ఎన్నికల నోటిఫి కేషన్ విడుదల చేసి ప్రచురించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆర్డీవో డి ఎస్ వెంకన్న మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించాలని,లేనియెడల నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలుతీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు అర్జున్, రవీందర్, కార్యా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 18 (జనం సాక్షి)** కేంద్ర పార్టీ పిలుపుమేరకు 13వ డివిజన్ 34వ బూత్ లో బూత్ స్వశక్తికరణ అభ్యాన్ లో భాగంగా డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం అధ్యక్షతన బూతుల్లో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ బూతులో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు కరోనా టీకాలు, ఉచిత రేషన్, మరుగుదొడ్లు, ముద్ర లోన్స్,విశ్వకర్మ యోజన, సీసీ రోడ్లు, స్మశాన వాటికలో, ఆయుష్మాన్ భారత్ వంటి వివిధ పథకాలు నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టడం జరిగింది అని వివరించారు.అలాగే పథకాలు లబ్ధి పొందిన వారిని కలిసి మాట్లాడడం జరిగింది. మరొక్కసారి కమలం పువ్వు గుర్తు కి ఓటు వేసి నరేంద్ర మోడీ ని గెలిపించాలని అలాగే వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు మరియు లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వన్నాల తో పాటు



13వ డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం , 34వ బూత్ అధ్యక్షుడు ఎండి. దస్తగిరి, జూలూరి వినయ్, మంద క్రాంతి, జన్ను నాగరాజు, కుమార్, అడ్డూరు క్రాంతి, అరుణ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కులాంతర వివాహం చేసుకున్నవారిని కించపరిస్తున్న ప్రతిపక్ష నాయకులు

### కడియం కావ్య విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

### ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సారయ్య



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 18 , (జనం సాక్షి ) :**కులాంతర వివాహం చేసుకుంటే కులం మారదు అని,కులాంతర, మాతాంతర వివాహం చేసుకున్న వారిని కించపరిస్తున్నారని కులాంతర వివాహ ఉమ్మడి వరం గల్ జిల్లా అధ్యక్షుడు పెసర సారయ్య అన్నారు. డివి జన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కులాంతర వివాహ సంఘం అధ్యక్షుడు పెసరు సారయ్య మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా కులాంతర, మతాం తర వివాహం చేసుకున్నవారిని అవమానించేలా కించ పరిచేలా మాట్లాడుతున్నారని ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్నవారు ఎవరైనా తండ్రి కులమే వర్తిస్తుందనికాంగ్రెస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య గురించి ఆమెకు కూడా తండ్రి కులమే వర్తిస్తుందని ,భర్త కులము వర్తించదని, మమ్మద్ కావ్య నజీర్ అని అనడం అవగాహన లేని వారు మాట్లాడే మాటలని అన్నారు. రాజకీయ నాయకుల్లారా మీరు ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వారిని అవమానపరిచేలా కించపరిచేలా మాట్లాడుతున్నారు కేవలం కడియం కావ్యనే కాదు, యావత్ తెలంగాణలో ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్న వారిని అవమాన పరుస్తూ కించప రుస్తూ మాట్లాడడం తగదని అన్నారు.మీ పిల్లల పెండ్లి లకై వరకట్నం పేరుతో కోట్లరూపాయలలో కట్నం తీసు కొవడం ఆడపిల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా అవు తుందని, పైసాకట్నం ఆశపడకుండా నిస్వార్ధంగా తమ కు నచ్చిన వారిని పెళ్లి చేసుకొని ఆదర్శంగా ఉంటున్న కడియం కావ్య అక్కతో పాటు ఇంటర్ క్యాస్ట్ పెళ్లి చేసు కునీ ఆదర్శంగా ఉంటున్న మేము కరెక్టా మీ అంతరం గానికే వదిలేస్తున్నామని, ఇకపైనా కడియం కావ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోము అని అన్నారు. పట్నంనుండి ప్రతి పల్లె వరకు ప్రతి గ్రామాల్లో కులాంతర వివాహం చేసుకున్న వాళ్లు ఎంతోమంది ఉన్నారు జాగ్రత్త, మేమంతా ఏకమైతే గ్రామాల్లో నాయ కులు తిరగలేరని అన్నారు.కొంతమంది తెలిసి తెలియ క కడియం కావ్య గుంటూరు వాసి అని అంటున్నారని, ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డపై పెరిగి ఈ గడ్డ పైన చదువుకొ ని ఈ గడ్డపైనే ఉద్యోగం చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమా లు చేస్తున్న కడియం కావ్య తన పుట్టినరోజు వేడుకల ను అనాథ ఆశ్రమాలలో, మానసిక వికలాంగులతో నిరాడంబరంగా వారికి ఆర్థిక సహాయంచేస్తూ, చదువు కోలేని వారికి ఆర్థికంగా సహాయం చేస్తూ వారి అభివృ ద్ధికి తోడ్పడుతుందని అన్నారు. కడియం కావ్య ని ఎదుర్కోలేక వారిపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కడియం కావ్య జోలికివేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కులాంతరవివాహ ఉమ్మడి వరంగల్ జిల్లాఅధ్యక్షుడు పెసర సారయ్య,జనగామజిల్లా నాయ కులు చిలగాని రాకేష్,మండల అధ్యక్షుడు సముద్రాల రాజు, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ గన్ను నర సింహులు, నీలగట్టయ్య, గట్టు రమేష్, జీడి రమేష్, అంబటి కిషన్ రాజ్, స్వామి నాయక్, తాటికొండ యా దగిరి, గుర్రం పాతి కుమార్, ఎంపీటీసీ రాజు, గోనెల వెంకటస్వామి, యండీ కలీం తదితరులు పాల్గొన్నారు.

## ఎండల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



### డిఎం అండ్ హెచ్ ఓ సుబ్బారాయుడు

**భీమిని, ఏప్రిల్ 18, (జనంసాక్షి) :**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య సిబ్బంది తో డిఎం అండ్ హెచ్ ఓ సుబ్బారాయుడు వేసవికాలంలో ఎండలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే క్రమంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఎండలు విపరీతంగా మండుతున్న దృష్ట్యా ఉపాధి హామీ పనులకు వెళ్లే వారికి వారి కొనుగోలు ధాన్యం కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ పాకెట్లు, ఎండ దెబ్బకొట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, కాటన్ పల్చడ దుస్తులను ధరించుకోవడం వల్ల ఎండ వేడిమి నుంచి రక్షణ పొందవచ్చని సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తలు,, ఏఎన్ఎంలు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రిలో కూడా ద్వితీయ అందుబాటులో ఉండాలని, వైద్యుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు అనంతరం ఆస్పత్రిలో పలు రికార్డులను తనిఖీ చేశారు. వైద్యాధికారి కృష్ణ, సిహెచ్ఓ జలపతి శ్రీనివాస్, హెచ్ ఎ ఉమా శంకర్, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.